JAYABHERIDAILY.COM
# ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 16-10-2025
Medchal - Malkajgiri | Thursday 16-10-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 140 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 140 | Pages : 8 | ₹: 5

**విలేకర్లు కావలెను**
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




## ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం..

- బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారు
- కిషన్ రెడ్డిపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 15 :**
తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారు.' అని రాజాసింగ్ ఆరోపించారు.

...మిగతాది 2 లో



## లోకేశ్, చంద్రబాబుపై జేపీ ప్రశంసలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15 :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధించిన ఓ కీలక విజయంపై లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ప్రశంసల వర్షం కురిపించారు. విశాఖపట్నంలో గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటుకు చొరవ చూపడం గొప్ప విజయమని కొనియాడారు. ఈ మేరకు ఆయన ఏపీ ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.వైజాగ్‌లో గూగుల్ హబ్ ఏర్పాటు కేవలం రాష్ట్రానికే కాకుండా, యావత్ భారత డిజిటల్ మౌలిక సదుపాయాల వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందని జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రక ఒప్పందం సాకారం కావడంలో సహకరించిన భారత ప్రభుత్వానికి కూడా

...మిగతాది 2 లో



## నా పై కుట్రచేశారు కవిత

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15:**
సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ,

...మిగతాది 2 లో



**రైల్వే ప్రాజెక్టులు, రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలు**

- **సబ్బవరం షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ రహదారి:** రూ.960 కోట్ల వ్యయంతో నిర్మాణం ప్రారంభం.
- **పీలేరు కాలూరు నాలుగు లేన్ల విస్తరణ:** రూ.1,140 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన.
- గుడివాడ నుజెళ్ల రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి కూడా శ్రీకారం.
- కొత్తవలస విజయనగరం నాలుగో లేన్ రహదారి (రూ.1,200 కోట్లు) ప్రారంభోత్సవం. పేందుర్తి సింహాచలం రైల్వే ఓవర్ బ్రిడ్జ ప్రారంభం. కొత్తవలస బొద్దవార, శిమిలిగుడ-గోరాపూర్ రైల్వే సెక్షన్లు జాతికి అంకితం. గెయిల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం.

# ఏపీలో ప్రధాని మోదీ శంకుస్థాపన

- నేడు కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన
- రూ.13,430 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ
- కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ - రూ.2,880 కోట్లు
- పారిశ్రామిక కారిడార్లు - రూ.4,920 కోట్లు
- రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, రోడ్డు ప్రారంభోత్సవాలు

**జయభేరి, కర్నూలు, అక్టోబరు 15 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పలు అభివృద్ధి కానుకలు అందించనున్నారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, రహదారి, రైల్వే రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నేడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి పర్యటన వివరాలను పీఎంవో అధికారికంగా ప్రకటించింది.

**రూ.13,430 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**
కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి మోదీ సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల ప్రాజెక్టులు ఉండగా, ఇవి రాష్ట్రాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

**కర్నూలు పూలింగ్ స్టేషన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ - రూ.2,880 కోట్లు**
కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రూ.2,880 కోట్ల వ్యయంతో కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ అనుసంధాన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచుతుంది.

**పారిశ్రామిక కారిడార్లు - రూ.4,920 కోట్లు**
ప్రధానమంత్రి మోదీ ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పనులకు, అలాగే పాపాఘ్ని నదిపై వంతెనకు, ఎస్. గుండ్లపల్లి-కనిగిరి బైపాస్ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులను NICDIT, APIIC సంయుక్తంగా అమలు చేస్తాయి. ఈ రెండు కారిడార్లు పూర్తయితే సుమారు రూ.21,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించనున్నాయి. అంతేకాకుండా లక్ష మందికి పైగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. రాయలసీమ పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక దశగా నిలుస్తుంది.

**శివాజీ స్ఫూర్తి కేంద్ర సందర్శన**
పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి మోదీ మొదటగా శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి, ఆ తర్వాత కర్నూలులో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

## ఈ నెల 18న గ్రూప్2 నియామక పత్రాల పంపిణీ

**జయభేరి, హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ



కార్యక్రమం సజావుగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ పోరుకు అంతా రెడీ




**జయభేరి, హైదరాబాద్ :**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థపై ఉత్కంఠ వీడింది. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు బీజేపీ అధిష్టానం దీపక్ రెడ్డి పేరు బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ బరిలోకి దిగుతున్నారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీత పోటీ చేస్తున్నారు. గోపినాథ్ ఆకస్మిక మృతిలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది.

**మాగంటి సునీత నామినేషన్..**
జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపినాథ్ భార్య మాగంగి సునీత నామినేషన్ దాఖలు చేశారు. షేక్ పేట తహసీల్దార్ ఆఫీస్ లో మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట జగదీష్ రెడ్డి, కేటీఆర్, తలసానితో సహా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వెళ్లారు.

## పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు




- విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం
- గూగుల్ పెట్టుబడుల వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర
- ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్యం, వ్యసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు
- గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు

**జయభేరి, అమరావతి :**
ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్ తో మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి... నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు.



## దేశంలో మావోయిజానికి చోటు లేదు

- సీఎం ఫడ్నవీస్

దేశంలో మావోయిజానికి చోటు లేదని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ స్పష్టం చేశారు. ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ బుధవారం ఫడ్నవీస్ సమక్షంలో ఆయుధాలు సమర్పించి అధికారికంగా జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ప్రకటించారు. మల్లోజులతో పాటు దాదాపు 60మంది మావోలు సీఎం సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా మల్లోజుల దంపతులను సీఎం అభినందించారు. నక్సల్స్ ఫ్రీ భారతే తమ లక్ష్యమని ఫడ్నవీస్ స్పష్టం చేశారు.

# గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

## ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పణ

**మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. ఆయనతో పాటు మరో 60 మంది ఆయుధాలు వీడతారని స్పష్టం చేశారు.**




**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15 :**
మహారాష్ట్ర సీఎం దేవెంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే లొంగిపోతానని.. అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని కండీషన్ పెట్టారు.ఈ విషయాన్ని గడ్చిరోలి పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు తెలిపారు. మంచి కోసం తాను ఓ అడుగు ముందుకేశారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్, సోను అలియాస్ భూపతి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్న సందర్భంగా ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పించారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మల్లోజులతో పాటు 60 మందికి పైగా సహచర మావోయిస్టులు బుధవారం ఉదయం ఫడ్రవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు.గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో మావోయిస్టుల లొంగుబాటు జరిగింది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## జూబ్లీహిల్స్ పోరుకు అంతా రెడీ

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పూర్తి షెడ్యూల్**

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల 13 అక్టోబర్ 2025
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్‌కు తుది గడువు 21అక్టోబర్ 2025
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన 22అక్టోబర్ 2025
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ ఉపసంహరణ 24అక్టోబర్ 2025
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ఎప్పుడు 11నవంబర్ 2025
- నవంబర్ 14న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్న ఎలక్షన్ కమిషన్
- మొత్తం 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తారు. ఇందులో 183 బూతుల్లో 1,200 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటారు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,500 మందికి మించి ఓటర్లు ఉండేలా రేషనలైజేషన్ పూర్తి చేశారు. ప్రతి పోలింగ్ బూత్ ఓటర్ నివాసానికి 2 కి.మీ. దూరంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు) 3,500 మందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ పొందారు. మొబైల్ ఫోన్లు పోలింగ్ బూత్ వెలుపల డిపాజిట్ చేయాలి. కొత్త యాప్‌లు, ఈసీఐనెట్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించి ఓటింగ్ లో ఈసీ, అధికారులు పారదర్శకత పెంచారు. హైదరాబాద్‌లోని ప్రముఖ రెసిడెన్షియల్ ప్రాంతం జూబ్లీహిల్స్ ఏరియా. ఇది సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో భాగం. ఈ ఉపఎన్నికలో 3.92 లక్షల మంది ఓటర్లు తమ హక్కు ఉపయోగించుకోనున్నారు.

## పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు

ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.

**ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్య, వ్యవసాయంలో కీలక మార్పులు**

ఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణం అయ్యింది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

61 మంది మావోయిస్టుల లొంగుబాటు అవుతున్నారని సీఎం, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు సీఎం ఫడ్నవీస్, పోలీసులకు తమ ఆయుధాలను సమర్పించారు. భూపతి అలియాస్ సోనుతో పాటు, మరో ఇద్దరు ప్రముఖ మావోయిస్టులు.. మొత్తం 61 మంది ఆయుధాలను వీడారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మహారాష్ట్ర వైపు ఉన్న దక్షిణ గడ్చిరోలి జిల్లాలోని దట్టమైన అడవిలో మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయం ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి నక్సల్ ఉద్యమానికి కేంద్రంగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా పోలీసులు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణలోని పెద్దపల్లికి చెందినవారు. మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు పిలుపుతో ఉద్యమబాట పట్టారు. అంచెలంచెలుగా ఎదిగిన మల్లోజుల మావోయిస్టు పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడు స్థాయికి చేరారు. మల్లోజుల మీద రూ.6 కోట్ల రివార్డ్ ఉందని గడ్చిరోలి పోలీసులు తెలిపారు. రాష్ట్ర మావోయిస్టు దళానికి నాయకత్వం వహించిన మల్లోజుల కొంతకాలం నుంచి ఆయుధాలు వీడాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గడ్చిరోలి పోలీసులను ఆశ్రయించి లొంగుబాటు గురించి చెప్పారు. ఆయన కండీషన్ మేరకు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ మల్లోజుల వేణుగోపాల్, 60 మంది లొంగిపోయారు. అభయ్ అనే పేరుతో మావోయిస్టు పార్టీ తరఫున లేఖలు విడుదల చేసేవారు. మావోయిస్టు పార్టీలో ఆయనను భూపతి, అభయ్, వివేక్ అనే పేర్లతో పిలిచేవారని సమాచారం.

## నా పై కుట్ర చేశారు కవిత

సామాజిక తెలంగాణను ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైతన్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

## లోకేశ్, చంద్రబాబుపై జేపీ ప్రశంసలు

ఆయన అభినందనలు తెలియజేశారు. అదే సమయంలో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జేపీ కీలక సూచనలు చేశారు. పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక వసతులు నిర్మించడం ఎంత ముఖ్యమో, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం కూడా అంతే అవసరమని ఆయన నొక్కిచెప్పారు. రాబోయే కొన్నేళ్ల పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రెవెన్యూ వ్యయాన్ని నిలిపివేయడంపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. ప్రస్తుతం బడ్జెట్ యేతర రుణాలు, ఇంకా చెల్లించని బిల్లులను కూడా కలిపితే రాష్ట్ర అప్పులు, స్థూల రాష్ట్రోత్పత్తి నిష్పత్తి 60 శాతాన్ని దాటిపోయిందని జయప్రకాశ్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఏమాత్రం నిలకడలేనిదని, భవిష్యత్తుకు మంచిది కాదని ఆయన హెచ్చరించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో చూపిన అదే పట్టుదలను, చొరవను ఆర్థిక నిర్వహణలోనూ, వనరుల వివేకవంతమైన వినియోగంలోనూ ప్రభుత్వం ప్రదర్శించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఇదేమి రాజ్యం..

'బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మరోసారి తన మాటల తూటాలను వదిలారు. అయితే తాజాగా నిన్న(మంగళవారం) కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ?' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# నైతిక విలువలు దిగజారే.. కాసులకు లోకం కక్కుర్తి పడే...

రోజు రోజుకి మానవ సమాజంలో నైతిక విలువలు పడిపోతున్నాయని ఆందోళన ప్రతి ఇంట్లో నిత్యం చర్చ నడుస్తుంది... నిజానికి మనిషి తన జీవన విధానాన్ని పూర్తిగా ఆర్థిక వనరులతో ముడిపడిన జీవితానికి అలవాటు పడిన పర్యవసానమే నైతిక విలువలు కోల్పోవడం జరుగుతుంది. ఇదే విషయంపై జయభేరి ప్రతిష్టాత్మకంగా సంధిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ....



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు



✍ జయభేరి, హైదరాబాద్ :

సాంకేతిక ఆధునిక పరిజ్ఞాన జీవన సరళి లో మానవ జీవన విధానం సుఖవంతమైనదిగా ఎలాంటి కష్టం లేకుండా తొందరగా లబ్ధి పొందాలి అనుకునే మానసిక ఆలోచన ఎక్కువగా వృద్ధి చెందడం ద్వారా మనుషుల్లో నైతిక విలువలు పూర్తిగా కోల్పోతున్నారు. వీటికి తోడు ఆయా సామాజిక మాధ్యమాల్లో రియాలిటీ షోలో కూడా పూర్తిగా నైతిక విలువలు లేకుండా ఉండేట్టుగా చూపిస్తూ పబ్లిక్ గా వ్యక్తిగత జీవన విధానంపై ఫోకస్ పెట్టడం తద్వారా సమాజంలో అలాగే ఉండాలి లేదు ఇలాగే బతకాలి అనే విధంగా ఆయా కుటుంబాల్లో పిల్లలు పెద్దలు అనే తారతమ్యం లేకుండా పూర్తిగా ఒకరిపై ఒకరికి గౌరవం లేకుండా బతికేస్తున్నారు. మనిషి ఒంటరిగా జీవించలేడు కాబట్టి ఒక భార్యను చేసుకొని కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని తద్వారా సంఘం సమాజం ఇలా తనకంటూ ఓ సమాజాన్ని నిర్మించుకున్న రోజుల్లో నాలుగు గోడల మధ్య జరిగే దాన్ని అతి రహస్యంగా జరిపించుకొని సమాజంలో గౌరవంగా మర్యాదలతో బ్రతికే రోజులు ఆనాడు ఉండేవి. ఒక మనిషి ఎదురుపడిన పెద్దవాళ్లు ఎదురొచ్చిన వారికి సవినయంగా నమస్కారం చేసే రోజులు ఇప్పుడు లేవనే చెప్పాలి.. ఎందుకంటే ఆధునిక సాంకేతిక జీవన విధానంలో ఎన్నో ప్రసార మాధ్యమాలు ఓటీటి ప్లాట్ ఫామ్ లు కోకొల్లలుగా వచ్చాయి వద్దనుకున్న మన ప్రసార మాధ్యమాల్లో మన ఇంట్లో జొరబడతాయి. వీటివల్ల రియాలిటీ షో లుగా పిలవబడే బిగ్ బాస్ అలాగే డాన్స్ రియాలిటీ షోలు పూర్తిగా పసిప్రాయం నుండి యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని చర్చ ప్రతి ఇంట్లో జరుగుతుంది.. వీటికి తోడు ఆయా ఛానల్ లో ఆడవారిని తల ఇంకో వైపు తిప్పకుండా కట్టిపడేసే టీవీ సీరియల్ ధారావాహిక నాటికలు పొద్దున్నుంచి రాత్రి వరకు వస్తూనే ఉంటాయి... అందులో పాత్రలు పాత్రధారులు కల్పితమే అయినప్పటికీ కుటుంబ వ్యవస్థపై అవి చేసే హాని అంతా ఇంతా కాదు.. ప్రతి ఇంట్లో మంచి చేసేవారు ఒక్కరు ఉంటే చెడు చేసేవారు నలుగురిని చూపిస్తూ తీసే సీరియల్ పూర్తిగా కుటుంబ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి.

**బిగ్బాస్ షో నా!? అది బూతు షోన!?**

నిజానికి బిగ్ బాస్ గత తొమ్మిది ఎపిసోడ్లు ధారవాహికంగా నడుస్తున్న. జనం ఆదరిస్తున్న ఆదరాభిమానాన్ని బట్టి విజయవంతంగా 9వ ఎపిసోడ్ బిగ్ బాస్ విజయవంతంగా నడుస్తోంది.. దానికి తోడు నిత్యం కాంట్రవర్సీ లతో నడిచే అశోక్ ఒకరిపై ఒకరు పట్టు సాధించేందుకు అన్నింటికీ తెగించి గెలుపే లక్ష్యంగా పోటీ పడడాన్ని ప్రతి క్షణాన్ని అనేక కెమెరాల ద్వారా బంధించి వారి తప్పులను మళ్లీ చూపిస్తూ వారిని కంట్రోల్ చేయడానికి యాంకర్ ని పెడుతూ జరిగే ఈ తతంగం అంతా పబ్లిక్ గానే రియాల్టీ షో వేదికగా జరుగుతుంది. ఇది అందరికీ తెలుసు.. అందులో పాల్గొన్న సభ్యులు కాకుండా టీవీల ముందు అదే పనిగా చూస్తూ కూర్చున్న అభిమానులు కూడా రియాలిటీ షో మాదిరిగా చూడరు తమ ఇంట్లో మెంబర్స్ గా చూసే విధానం 9 ఎపిసోడ్ ల నుంచి జరుగుతూ వస్తూ ఉంది. ఇక్కడే సామాజిక విలువలు పూర్తిగా నైతిక విలువలు మంట కలిసి పోతున్నాయి అన్నది కూడా అర్థం ప్రజలకు అర్థం కావడం లేదు... బిగ్ బాస్ షోలో రియాలిటీ షో అయినప్పటికీ అక్కడ విజయం సాధిస్తే ఏదో ప్రపంచాన్ని గెలిచి వచ్చినట్టుగా లేకపోతే సమాజంలో తానే నిజమైన మనిషిగా ఎంపిక తమకు తామే చేసుకుంటూ గర్వంగా ఫీల్ అవుతూ వస్తున్న ఈ నేపథ్యంలో.. అసలు బిగ్ బాస్ షోలో జరుగుతున్నది ఏంటి? అందులో ఉండే సభ్యులకు కనీసం నైతిక విలువలు ఉన్నాయా? ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ మాట్లాడుకునే మాటలు తిట్టుకునే తిట్లు ప్రతి కుటుంబంలో ఆశతో ఎదురు చూసి వీక్షిస్తున్న ప్రేక్షకులకు ఏం అర్థాలు వెళ్లిపోతున్నాయి? ఇలా అనుకుంటూ పోతే సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి! ప్రసారాన్ని స్పాన్సర్ చేసిన స్పాన్సర్లకు పెట్టిందానికంటే ఎక్కువగా ప్రచారం దొరకడం ఇంకొక వైపు సమాజంలో జనాధరణ ఎక్కువగా లభించడం అదే పనిగా హీరో నాగార్జున ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ బిగ్ బాస్ షోను ధారావాహికంగా ముందుకు తీసుకు వెళుతుండడం ఈ షోను విజయవంతం చేయడానికి కారకులుగా కనిపిస్తుంది.. అంతెందుకు హీరో నాగార్జున ఇంట్లో సమస్యలు లేవా? కుటుంబ కలహాలు లేవా? ఆఖరికి బిగ్ బాస్ షోలో బిగ్ బాస్ గా వ్యవహరిస్తున్న నాగార్జున కి చెప్పే వాళ్ళు ఎవరూ లేరా అంటే ప్రతి ఇంట్లో పోయి ఉంది కదా అన్న సమాధానం అన్వయించుకోవాలి.

**బిగ్బాస్ షో ఒక్కటే కాదు ప్రతి నిత్యం ఆయా వివిధ ఛానల్లో ప్రసారమయ్యే ధారవాయిక సీరియల్ పూర్తిగా కుటుంబ వ్యవస్థను నిలబెట్టడం పక్కన పెడితే మానవ సంబంధాలు విడగొట్టడం విద్వేషాలు రగిలించడం పరుష పదజాలం మాట్లాడడం ఇలా ఎన్నో మనకు తెలియకుండానే మన ఆలోచనని మన బ్రతుకుని తమ వైపు తిప్పుకునే ఆ సీరియలు లేకుండా పోతే ప్రతి ఇంట్లో నైతిక విలువలు బరువు బాధ్యతలు మెరుగుపడతాయి. అలా అని సీరియల్లు ఆపేస్తే గోల చేసే ఒక బ్యాచ్ లేకపోలేదు.. ఇక బిగ్ బాస్ ను ఏమన్నా అంటే నీ కంటికి అలా కనిపిస్తుందా మాకైతే ఇది మా జీవితాన్ని మార్చేస్తుంది మేము ఎలా బతకాలో నేర్పిస్తుంది మేమేంటో మాకు అర్థంలో చూపిస్తుంది అంటూ అర్థంఅంతమైన నీతి వాక్యాలు చెప్పే మనుషులు లేకపోలేదు.. అంతెందుకు ఇదే తొమ్మిదవ ఎపిసోడ్ బిగ్ బాస్ షోలో ఒక వ్యక్తి నేను ఇలాగే ఉంటాను నేను వెళ్ళిపోయిన పర్లేదు అంటూ నిక్కచ్చిగా నిర్మొహమాటంగా మాట్లాడడం మనం చూసాం.... మరొకరు అరవింద బ్రతుకు లేదన్నట్టుగా అరచి గోల పెట్టి సాధించుకోవడాన్ని చూస్తున్నాం... మరొకరు ఎవరిని ఏమనకుండా ఎవరితో మాట్లాడకుండా అలగడం చూస్తున్నాం..ఇలా నవరసాలు మాత్రమే ఉన్నాయి అనుకుంటే పొరపాటు 100 రసాలు కూడా బిగ్బాస్ షో లో మనం నిత్యం చూస్తూ వాటిని అలవాటు చేసుకుని మన జీవితంలో అన్వయించుకోవడం వలన కలిగే దౌర్భాగ్యస్థితి నైతిక విలువలను కోల్పోవడం. నిజానికి సమాజానికి ఇలాంటి షోలు అవసరమా? అంటే అది వ్యాపారం!? డిజిటల్ బిజినెస్? చూసేవాడికి చూసినంత ఆనందం! డబ్బులు దండుకునే వాడికి వాడి ఆనందం! ఇలా ఎవ్వరి ఆనందాలు అనతి కాలంలో అధిక సంపాదనలు కూడగట్టుకుని సంపాదనే కాకుండా సమాజంలో ఒక ఇమేజ్ ని దక్కించుకోవడానికి అయినా సరే బిగ్ బాస్ లోకి వెళ్ళాలి అనే తపనతో ఎంతోమంది తమను తాము వ్యక్తిగత జీవితాన్ని మార్కెట్లో పెట్టి కాసులు దండుకోవడానికి తెగ ముందుకు వస్తున్నారు ఇదే అతి పెద్ద దౌర్భాగ్యం...**

ఉమ్మడి కుటుంబాలు ఇచ్చిన ఆ రోజు నుంచి చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అన్న రోజులు దాటి ఈరోజు అతి త్వరగా ధన సంపాదన సమకూర్చుకోవాలి అంతే స్పీడుగా నేనెవరో నేనేంటో ఈ సమాజానికి తెలవాలి అంటూ పరుగు తీసేయ్ ప్రయత్నంలో తప్పటడుగులు పడుతున్నాయి... సరి చేసుకోకపోతే సమాజం పూర్తిగా విచ్ఛిన్నం అవుతుంది.. మానవ సంబంధాలు మెరుగుపడాలంటే ప్రతి ఇంట్లో చేతనైన చేయగలిగిన ప్రతివారు కష్టపడాలి.. అమ్మ నాన్న అత్త మామ బాబాయ్ పిన్ని అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్య ఇలా ఉన్న సంబంధాలను మాతృభాషలోనే మాట్లాడుకుంటూ వారికి సముచిత స్థానాన్ని ఇస్తూ గౌరవాన్ని అందివ్వడం వల్ల కొంతలో కొంత నైతిక విలువలను కాపాడుకొని వెలుసుబాటు దొరుకుతుంది... ఇలాగే రియాల్టీ షోలు డ్యాన్స్ షోలు సీరియల్ ఇలాగే తీస్తాం మీరు అలాగే చూస్తూ పోండి అంటే కచ్చితంగా ఒకరోజు కుటుంబాలు ఇచ్ఛినమవుతూ నైతిక విలువలు నడి బజార్లో కాసులకు అమ్ముడుపోయే పరిస్థితి ఈనాడు దాపురించింది అంటే ఆనాడు మనం వేసిన తప్పటటుడుగే....

**ఇక రియాలిటీ డాన్స్ షో లు....**

వయసుతో నిమిత్తం లేకుండా చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు ప్రతి అంగాన్ని ప్రదర్శిస్తూ వేసే జిమ్నాస్టిక్ డాన్సులు సినిమా పాటలు మిక్స్డ్ మ్యూజిక్ కలిపి కొట్టే పిచ్చి డాన్స్ వెర్రి వేషాలు వేకిల్ డాన్సులు రియాలిటీ డాన్స్ షోలో కనిపిస్తున్న ప్రతి సందర్భం యువత మానసిక పరిస్థితిని హద్దు దాటే పనులు చేస్తున్నాయి... నాట్యం అంటే నటరాజుని అడుగులు ఏనడో మరిచిపోయింది ఈ సమాజం.. నృత్యంలో నవరసాలు ఒలికించాలి అన్న ఆ సత్యం ఈనాడు రియాలిటీ షోలో కనుమరుగ అవుతూనే ఉన్నాయి... ఇంకెక్కడి సమాజం ?ఇంకెక్కడి నైతిక విలువలు? ఇంకెక్కడి గౌరవం?

ఇదేనా ఆధునిక సాంకేతిక జీవన విధానం... ఇందుకేనా సాంకేతిక రంగంలో మనం అగ్రగామిగా నిలుస్తూ వస్తున్న సందర్భం... ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మరింత టెక్నాలజీతో ముందుకు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ దేశంలో మానవ సంబంధాలు కాదు భార్యాభర్తల సంబంధాలు కూడా ఎక్కువ రోజులు నిలిచి ఉండలేం అన్న సందేహం కలుగుతుంది. మా పెళ్లయి 25 సంవత్సరాలు మా పెళ్లయి 50 సంవత్సరాలు అంటూ గొప్పగా చేసుకునే ఆ శుభ సందర్భాలు ఇకముందు ఉండవేమో... ఏమో ఎవరికి తెలుసు? వెంపటి చెట్లకు నిచ్చెనలేసే రోజులు వస్తాయని వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పాడటగా.. అదే నిజమైతే నైతిక విలువల మడిచి అక్కడ పెట్టుకో అన్నవాళ్లు మన కడుపులోనే పుడుతారు.... ఏది ఏమైనా సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ జీవన విధానం మారుతున్నప్పటికీ మానవ సంబంధాలు నైతిక విలువలు మరిచిపోతే మనిషి పుట్టుకకు అర్థమే ఉండదు.... రియాలిటీ షోలు టీవీ సీరియల్ అవన్నీ పక్కా ప్లాన్ తో స్క్రిప్ట్ తో జరిగేవి ఇది మర్చిపోకుండా వాటికి అలవాటు పడి బానిసగా మారకండి సమాజంలో నైతిక విలువలు మానవ సంబంధాలు పోగొట్టుకోకుండా మనిషిగా జీవించడానికి ప్రయత్నించండి..

## దుఃఖాన్ని కూడా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 15 :

భర్తను తలచుకుని బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే ఆ దుఃఖాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగంటి సునీత దుఃఖాన్ని అవమానించేవిధంగా కాంగ్రెస్ మంత్రులు నానా మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజ్ఞత మరచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ ఐదేండ్ల కోసం బీఆర్ఎస్ నుంచి గెలిచారని హరీశ్‌రావు అన్నారు. కానీ దురదృష్టవశాత్తు చనిపోయారు.. ఆ కుటుంబాన్ని నిలబెట్టాలి.. అని అన్నారు. అందుకే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ ఇచ్చామని తెలిపారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయి రెండు నెలలు కాలేదు.. భర్తను తలచుకుని బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే ఆ దుఃఖాన్ని



కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగంటి సునీత దుఃఖాన్ని అవమానించేవిధంగా కాంగ్రెస్ మంత్రులు నానా మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజ్ఞత మరచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు విజ్ఞులు.. ప్రజలు మంచి, చెడు ఆలోచిస్తారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. బిహార్‌లో ఓట్ చోరీ అని రాహుల్ గాంధీ అంటున్నాడని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఓటు చోరీ చేస్తుంటే ఎందుకు మాట్లాడవని రాహుల్ గాంధీని నిలదీశారు. రేవంత్ రెడ్డిని ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో భర్తను కోల్పోయిన సునీతను ఒడడగొట్టాలని 20 వేల దొంగ ఓట్లను కూడగట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఏం చేసింది, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ద్రోహం చేశాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి చేసేదొకటి అని అవిమర్శించారు. రాహుల్ గాంధీ మొహబ్బత్ కి దుకాణ్ అని అంటారు. మోదీ సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ అంటారని గుర్తుచేశారు. కానీ జరుగుతున్నది ఏమిటి? హైడ్రా పేరిట పేదవారి ఇల్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ అని ప్రశ్నించారు. పెద్దపెద్ద ఇల్లులు కూలకొట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డి ఇల్లు నీళ్లల్లనే ఉంటది.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు హైడ్రాలనే ఉంటది. ఎమ్మెల్యే గాంధీ గవర్నమెంట్ ల్యాండ్ కబ్జా పెట్టుకుని ఉంటాడని అన్నారు. పండుగ పూట ఆదివారం నాడు రాత్రి వచ్చి గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదికి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. పెద్దోళ్ల ఇల్లులు కూలగొట్టట్లేదు.. పేదోళ్ల ఇల్లులు ఎందుకు కూలగొడుతున్నావ్ రేవంత్ రెడ్డి అని రాహుల్ గాంధీ ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు.

# అత్యంత వైభవంగా కార్తీక మాసోత్సవాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 15 :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈఓ జి.రవి నాయక్ తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట దేవస్థానంతో పాటు కొండ కింద వ్రత మండపాన్ని ఆయన పరిశీలించారు. కార్తీకమాసంలో అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని ఇంజినీరింగ్, శానిటేషన్, వ్రత మండపం, రిసెప్షన్, గోదాం, పరిపాలన, భద్రతా సిబ్బంది, పాతగుట్ట, ప్రసాద విక్రయం, ప్రచార శాఖ, లీజెస్, ఆన్ లైన్ విభాగాలకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇంచార్జి ఈవో మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలోని హాల్ 1,2 లలో రోటేషన్ పద్ధతిన 6 బ్యాచ్ లుగా సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై చివరి 6వ బ్యాచ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా 8 బ్యాచ్ లుగా వ్రతాలు జరుగనున్నట్లు చెప్పారు.
ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వ్రతాలు కొనసాగుతాయన్నారు. పాతగుట్ట ఆలయంలో నాలుగు బ్యాచ్ లు, కార్తీకపౌర్ణమి రోజున 6 బ్యాచ్ లు వ్రతాలు నిర్వహిస్తామన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5వ తేదీన ప్రధానాలయంతో పాటు అనుబంధ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో ఆకాశ దీపారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్తీకమాసం వరకు ప్రతి శని, ఆదివారాలలో వెయ్యి మందికి ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన సదస్సు

**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 15:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట సిఐ మాదాసు శంకర్ గౌడ్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, ట్రాఫిక్ నియమాలు వంటి వివిధ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగము వాటి దుష్ప్రభావాలు గూర్చి వివరించినట్లు తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

- **మడికొండ ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు**

**జయభేరి, పరకాల, అక్టోబర్ 15:**

బుధవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు మూడేళ్లగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలు లేఖలు రాశారు దీనివల్ల పాఠశాలలో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు 7వేల మంది గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. 154కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు గత ఆరు నెలలుగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలు విడుదల చేయాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు.

# ప్రియుడుతో కలిసి భర్తను చంపిన భార్య

- **2 లక్షల 80 వేల సఫారీ ఇచ్చి భర్తను హత్య చేయించిన భార్య.**
- **ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం**

**జయభేరి, నాగర్ కర్నూల్ :**



పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్న భర్తను తన ప్రియుడుతో కలిసి ఓ భార్య హతమార్చింది. ఈ సంఘటనకు సంబంధించి డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మైనగాని రాములు కు పెద్ద కొత్తపల్లి మండలం వెన్నచర్ల కు చెందిన మానసతో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. గత ఐదు నెలల క్రితం ఇంట్లో బంగారం పోయింది అని పోయిన బంగారం ఎవరు దొంగిలించారు అన్న విషయాన్ని పెద్ద ముద్దనూరు గ్రామానికి చెందిన మంత్రగాడు సురేష్ గౌడ్ చెబుతాడని మానస తన భర్త రాములును తీసుకొని వెళ్ళింది. ఈ నేపథ్యంలోనే మానససురేష్ గౌడ్ మధ్య ఏర్పడ్డ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం భర్తకు తెలియడంతో అతను తన భార్యను మందలించాడు. తీరు మార్చుకోవాలి అని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేక పోయింది. తన భర్త రాములు ఉంటే తమ వివాహేతర సంబంధం కొనసాగడం కష్టం అని భావించి. తన ప్రియుడు సురేష్ గౌడ్ తో కలిసి ప్లాన్ వేసింది. ఈనెల 8న నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లిలో జరిగే ఓ వివాహానికి నా భర్త రాములతో పాటు కుటుంబ సభ్యులందరం వెళ్తున్నామని సమాచారం ఇచ్చింది. దీనితో సురేష్ గౌడ్ పెద్ద కొత్తపల్లి మండలం వెన్న చర్ల కు చెందిన బాల బీరు, అతని బావమరిది హనుమంతుకు రాములును హత్య చేసేందుకు ఒక్కొక్కరికి సహకరించాలని కోరాడు. అందుకు 2,80,000 కుదుర్చుకున్నాడు. పెళ్లి వేడుకలలోనే ఉన్న రాములును బాల బీరు, హనుమంతు దావత్ ఇస్తామని చెప్పి సురేష్ గౌడ్ వ్యవసాయ పొలం వద్దకు తీసుకువెళ్లారు. మద్యం ఎక్కువగా తాగించి మతిస్థిమితం కోల్పోయేలా చేశారు. అనంతరం ఒక కారులో నలుగురు గుడిపల్లికి చేరుకున్నారు. అక్కడ మరింత మద్యం సేవించి.. వెంట తెచ్చుకున్న ప్లాస్టర్ తో రాములుకు ఊపిరి ఆడకుండా ముఖానికి చుట్టారు. ప్రాణాలు కోల్పోయిన అనంతరం మోటార్ బైక్ ప్రమాదంలో మరణించినట్లుగా నమ్మించేందుకు రాములు ముఖంపై గాయాలు చేశారు. సమాచారం తెలియడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుని తండ్రి పాండయ్య తన కుమారుడి మృతి పై అనుమానాలు ఉన్నాయి అని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణలో నిందితులు రాములును అతని భార్య సహకారంతో హత్య చేశామని నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు హత్యకు ప్రోత్సహించిన మానస, హత్య చేసిన సురేష్ గౌడ్, హనుమంతు బాల బీరు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**జయభేరి, గార్ల, అక్టోబర్ 15:**

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. కాళ్లకు చేపల వల చిక్కుకోవడంతో అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన కాంపాటి ఉపేందర్ (32) గ్రామ సమీపంలోని అప్ప సముద్రం చెరువుకు తమ గ్రామానికి చెందిన నరసయ్య అనే వ్యక్తితో కలిసి చేపల వేటకు వెళ్ళినట్లు మృతుడి తల్లి కాంపాటి కోటమ్మ గార్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ కుమారుడితో కలిసి చేపల వేటకు వెళ్లిన నరసయ్య ఒక్కడే ఇంటికి రావడంతో తమ కుటుంబ సభ్యులతో కలిసి చెరువు వద్దకు వెళ్లి చూడగా చెప్పులు, సంచి అక్కడే పడి ఉండడం గమనించి అనుమానం వచ్చి గ్రామస్తులను పిలిపించి వారి సహాయంతో చెరువులో గాలించగా తమ కుమారుడు శవమై తేలి చనిపోయినట్లు మతుడి తల్లి తెలిపారు. ప్రమాదవశాత్తు కాలికి వల తగిలి చుట్టుకొని తమ కుమారుడు చనిపోయి ఉంటాడని తనతో పాటు చేపల వేటకు వెళ్లిన నరసయ్యను విచారించి తమ కుటుంబాన్ని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. మృతుడి తల్లి, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కు కృతజ్ఞతలు




**జయభేరి, గుండ్లపల్లి :**

డిండి మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మీపతి రాథోడ్ బుధవారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఫోటో ఫ్రేమ్ ను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# హిందీపై తమిళనాడులో ఉక్కుపాదం.. పాటలు, సినిమాలపై బ్యాన్..!




**జయభేరి, చెన్నయ్ అక్టోబర్ 15:**

త్రిభాషా సూత్రంపై కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ విభేదాల నేపథ్యంలో విద్యా విధానాన్ని మార్చిన సీఎం స్టాలిన్ తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో అసెంబ్లీలో ఓ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదిత చట్టంపై చర్చించేందుకు నిన్న రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వం మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. రాష్ట్రం అంతటా హిందీ హోర్డింగ్‌లు, బోర్డులు, హిందీ సినిమాలు, హిందీ పాటలను నిషేధించే లక్ష్యంతో ఈ బిల్లును రూపొందించినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రాజ్యాంగానికి లోబడే దీన్ని రూపొందించినట్లు సమాచారం. తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని డీఎంకే సహా పలు పార్టీలు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. తమిళనాడుపై బలవంతంగా హిందీ భాషను రుద్దడానికి వ్యతిరేకంగా ఆ రాష్ట్ర శాసనసభ ఇటీవలే ఓ తీర్మానం చేసింది. అధికార భాషలపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సెప్టెంబర్ 9న రాష్ట్రపతికి ఈ కమిటీ నివేదించిన సిఫారసులు తమిళంసహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ సీఎం ఎంకే స్టాలిన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంతోపాటు హిందీయేతర భాషలు మాట్లాడే రాష్ట్రాలకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులు వ్యతిరేకంగా ఉన్నాయని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దీన్ని అసెంబ్లీ ఆమోదించింది.

# బల్క్ డ్రగ్ పార్క్ రద్దు ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలి

**జయభేరి, పరవాడ:**




సిఐటియు ఆధ్వర్యంలోబల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని బుధవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర సిఐటియు కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద పర్యావరణం కి.ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపడుతుందని ఈ చర్య దుర్మార్గమన్నారు.
ప్రజలు ,పర్యావరణం నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పరిశ్రమ వలన మత్స్యకారులకు ఉపాధి కోల్పోతారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని. ఇప్పటికె తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కాకినాడ తీరం తొండంగి వద్ద వచ్చిన బల్క్ పరిశ్రమని అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్య పేట తీసుకొచ్చారని.
దీనిని రద్దు చేయాలని పోరాడుతున్న ప్రజా సంఘాల నాయకులు పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వెంటనే అనుమతులు రద్దు చేయాలని.
మత్స్యకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ, కె నాయుడు, బి శ్రీను, సత్తిబాబు, రమణ, జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషన్ మాసం ప్రోగ్రామ్



**జయభేరి, దేవరకొండ :**

ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషన్ మాసం ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మన పరిసరాలలో దొరికేటటువంటి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సిరి ధాన్యాలు, చిరుధాన్యాలు అంగన్వాడీ కేంద్రంలలో ఇచ్చే పౌష్టికాహారము అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని తెలియజేశారు. జంక్ ఫుడ్ తినకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు, వెల్ బేబీ షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ.. ఐసిడిఎస్ సేవలు అన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇతర ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థలాలు కోల్పోయే వారికి ఇందిరమ్మ ఇల్లు

- **రోడ్డు బాధితుల వినతిని ఆలేరు ఎమ్మెల్యేకు నివేదిస్తామన్న అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 15:**



యాదగిరిగుట్ట పురపాలక కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం పాతగుట్ట రోడ్డు విస్తరణలో స్థలాలు,ఇల్లు కోల్పోతున్న యజమానులతో చర్చించారు. ఈ చర్చలో స్థలాలు కోల్పోతున్న యజమానులు కొందరు 40 ఫీట్ల రోడ్డు వేయాలని... మరికొందరు టెంపుల్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని... మరికొందరు డివైడర్ లేకుండా వేయాలని... తదితర ఇతర ప్రతిపాదనలు..సందేహాలు వ్యక్తం చేశారు. పుణ్యక్షేత్రంలో అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు కనీసం 50 ఫీట్లు ఉండాలని.. అందులో డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఉండాలని అదనపు కలెక్టర్ బాస్కర్ రావు తెలిపారు. పూర్తిగా స్థలాలు కోల్పోయే వారికి ఇందిరమ్మ ఇల్లు స్కీం లో అవకాశం కల్పిస్తామని వచ్చిన సందేహాలను ఆలేరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి దీనిపై స్పష్టత ఇస్తామని కూడా రోడ్డు విస్తరణ బాధితులకు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, టిపిఎస్ నరేష్, స్థానికులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**జయభేరి, చందంపేట :**

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జడ్పిహెచ్ఎస్ చందంపేట పాఠశాలలో జయంతి వేడుకలు చాలా ఘనంగా చేయడం జరిగింది ఈ సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలారాణి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఇండియన్ మిస్సైల్ మ్యాన్ గా క్షిపణులను అభివృద్ధి చిందించిన వ్యక్తిగా, భారత రాష్ట్రపతిగా, ఎంతోమంది శాస్త్రవేత్తలకు స్ఫూర్తి ప్రధాతగా, విద్యార్థులలో యువతలో స్ఫూర్తిని ఉత్తేజాన్ని నింపిన వ్యక్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందంపేట మండల విద్యాధికారి నరసింహ విచ్చేసినారు. తదుపరి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమములో ఎం చంద్రశేఖర్, గోవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, ఎల్ మధు, రామచంద్రు, విజయ, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవలో అరికపూడి గాంధీ



**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 15 :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని బుధవారం పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలుకగా ప్రధాన ఆలయంలోని స్వయంభుల దర్శనం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదం చేసి స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి

- గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**జయభేరి, కరీంనగర్ :**

గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్, పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# కర్నూల్ జిల్లా ప్రధాని సభకు తరలి వెళ్లిన తెలంగాణ ఆర్టీసీ బస్సులు



**జయభేరి, హైదరాబాద్ అక్టోబర్ 15 :**

కర్నూలు జిల్లాలో 16న జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రత్యేక బస్సులను పంపినట్లు బర్కత్ పురా డిపో మేనేజర్ మంజుల తెలిపారు. బుధవారం డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ పైఅధికారుల ఆదేశానుసారం నగరం లోని 16 డిపో ల నుండి దాదాపు 20 బస్సుల చొప్పున కర్నూలు జిల్లాకు ప్రత్యేకంగా పంపినట్టు తెలిపారు. అంతేకాకుండా నగరంలోని ఆయా డిపోల నుండి ఆర్టీసీ బస్సులను అక్కడికి పంపినట్లు అధికారులు వెల్లడించారు.

# పాత పద్ధతిలోనే రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలి

- సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష
- సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 15 :**




రీజనల్ రింగ్ రోడ్ పాత అలైన్ మెంట్ ప్రకారమే ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ నిర్మాణ పనులు చేపట్టాలని మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఫరూక్ నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై ఆయన మాట్లాడుతూ.. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని... కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు. ఇందులో కొంతమంది అధికార పార్టీ నాయకులు భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నేనున్నానని అంటూ బహిరంగంగా ప్రెస్ మీట్ నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 26 గ్రామాల గుండా 6 మండలాల్లో ట్రిబుల్ ఆర్ బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి 2013భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం మాజీ సర్పంచ్ పూజారి లక్ష్మయ్య, రమేష్, చంద్రకాంత్, నగేష్, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్, మహమ్మద్, బాబు, కుర్మయ్య ఈశ్వర్, రాజు, బొజ్జ నాయక్, రాజేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, అక్టోబర్ 15:**




బుధవారం పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్లో పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అని అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, తాహసిల్దార్ జగన్ మోహన్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్, శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# రైలులో మహిళపై ఆత్యాచారం, దోపిడి

**జయభేరి, గుంటూరు:**

గుంటూరు నుంచి పెద్దకూరపాడు మధ్య రైలులో మహిళపై అత్యాచారం జరిగింది. రాజమహేంద్రవరంలో బాధిత మహిళ సంత్రగచి ప్రత్యేక ట్రైన్ ఎక్కింది. రైలు గుంటూరుకు చేరుకునేసరికి సదరు బోటీ మొత్తం ఖాళీ అయింది. అక్కడ ఒక వ్యక్తి రన్నింగ్ ట్రైన్ లో మహిళ భోగిలోకి ప్రాధేయపడి ఎక్కాడు. ఒంటరిగా ఉన్న మహిళపై 40ఏళ్ల వ్యక్తి కత్తితో బెదిరించాడు. హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కొని, డబ్బులు లాక్కొని అత్యాచారం చేసాడు. బాధితురాలపై ఆత్యాచారం చేసిన వ్యక్తి పెద్దకూరపాడు స్టేషన్ వద్ద దిగి పారిపోయాడు. బాధిత మహిళ చర్లపల్లికి రాగానే నేరుగా సికింద్రాబాద్ జిఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# రైతులకు అందుబాటులో వెటర్నటీ డిపార్ట్మెంట్ ఉండాలి

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట:**




యాదగిరిగుట్ట మండలంలోని చోల్లేరు గ్రామంలో ఉచిత గాలి కుంటు టీకా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన రైతుల యొక్క పశువుల కోసం మెడిసిన్ అందజేసి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు వ్యవసాయానికి వెన్నుముకలుగా ఉండేవి పశువులు వాటిని సంరక్షించడం మన బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలి కుంటు వ్యాధి టికాను రైతులందరూ తమ పశువులకు ఉపయోగించుకోవలన్నారు. మన ప్రాంత రైతులు వ్యవసాయంతో పాటు డైరీ మీద కూడా ఎక్కువ ఆధారపడుతున్నారని అన్నారు. వెంటర్నేటి డిపార్ట్మెంట్ వారు రైతులకు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.జానయ్య, పశు సంవర్ధక శాఖ అధికారులు రామచంద్రా రెడ్డి, శ్రీకాంత్, చంద్రారెడ్డి, భాస్కర్, రామకృష్ణ, మహేందర్, క్రాంతి, రేఖ, నర్సింహా, మాజీ ఎంపిటిసి అరుణ, మాజీ సర్పంచ్ తొటకూరి బీరయ్య, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ పై హ్యామ్ పద్ధతిలో రోడ్లు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15:**

తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊపిరి నింపింది. హ్యామ్ విధానంలో పలు కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో కేంద్రం 40 శాతం, నిర్మాణ సంస్థలు 60 శాతం నిధులు వెచ్చించనున్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా 124 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆమోదించింది. మొత్తం రూ.3.45 లక్షల కోట్లతో 6,376 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టే ప్రణాళిక రూపొందించారు. వీటిలో తెలంగాణకు చెందిన ఐదు ప్రధాన మార్గాలకు చోటు దక్కింది. అర్మూర్-జగిత్యాల, జగిత్యాల-మంచిర్యాల్ మార్గాలను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. అలాగే జగిత్యాల-కరీంనగర్ మధ్య రహదారి విస్తరణ కూడా ఈ జాబితాలో ఉంది. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్-పనాజీ సెక్షన్‌లోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ వరకు ఉన్న ఎన్‌హెచ్-167 రహదారికి కూడా నిధులు కేటాయించారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ 160 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్-161ఏఏగా నిర్ణయించారు. మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గూడెబల్లూరు వరకు 80 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2,662 కోట్లతో ఫోర్ లేన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల-మంచిర్యాల్ రహదారికి రూ.2,550 కోట్లు, అర్మూర్-జగిత్యాల రహదారికి రూ.2,338 కోట్లు, జగిత్యాల-కరీంనగర్ రహదారికి రూ.2,384 కోట్ల నిధులు కేటాయించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు రావొచ్చు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర రహదారులు విస్తరించడంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక రంగాలకు కూడా ఈ రహదారులు కొత్త అవకాశాలను తెరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు

- ఆర్.కృష్ణయ్య వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు
- ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 15 :**



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు బగ్గుమంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చినుకు చినుకు గాలివానై తారా స్తాయికి చేరుకుని ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్నారు. ఆర్.కృష్ణయ్య వర్గీయులయిన బీసీ సంఘము నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్.రామచంద్ర రావు తో ఫోటోలు దిగే సమయం లో ఆదిపత్య పోరు కొట్టొచ్చినట్లు కనబడింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణను సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయంలో గుజ్జ కృష్ణ ను హోదాను మరిచి పక్కకు తోసాడు. జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా, వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉదృతంగా మారి ఒకరిపై ఒప్కరు చేయి చేసుని నానా భీబస్తం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అద్యక్షుడు రామచంద్రా రావు జోక్యంతో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం.

# సుబ్బరామిరెడ్డికి మాఫీ చేసిన బ్యాంకు డబ్బులు ఎవరివి?



జయభేరి, హైదరాబాద్ :

లోకంలో ఎవరూ బంగారు చెంచాతో, బొడ్డులో వరాలు పోసుకుని పుట్టరు.బ్యాంకులు కూడా అంతే. బ్యాంకులు అంటే? ఆర్థిక పరిభాషలో డబ్బులు ఉన్న వారి (పొదుపుదారులు)నుండి డిపాజిట్ల పేర తీసుకుని అప్పులు తీసుకునే వారికి, రుణ గ్రహీతలకు డబ్బులను ఇచ్చి ఆర్థిక మధ్యవర్తిత్వం వహించుచున్నవి.ఇక డబ్బుల పరిభాషలో డబ్బులు స్వీకరిస్తూ, నిల్వచేస్తూ, అప్పులను ఇస్తున్నవి.డబ్బులను డిపాజిట్ చేస్తున్నవారికి రుణ దాతలుగా డబ్బులను అప్పుగా తీసుకునే వారికి రుణగ్రహీతలుగా మధ్యవర్తిత్వం వహిస్తున్నవి. అన్ని బ్యాంకులకు మార్గదర్శకాలను ఇస్తూ పెద్దన్నగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)పని చేస్తుంది. భారత రిపబ్లిక్ ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ యాజమాన్యం వహిస్తుంది.21 మంది సెంట్రల్ బోర్డాఫ్ డైరెక్టర్లు,గవర్నర్లు నలుగురు, డిప్యూటీ గవర్నర్లు ఇద్దరు ,ఆర్థిక మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి,ఆర్థిక సేవల కార్యదర్శి , ప్రభుత్వం నామినేటెడ్ చేసిన 10 మంది డైరెక్టర్లు కలిసి పని చేస్తారు.కర్ణాటక రాష్ట్ర మైసూర్ లో,పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సల్బోనిలో కరెన్సీ నోట్లను ముద్రిస్తుంది.ద్రవ్య అధికారాన్ని సూత్రీకరించుచు, ద్రవ్య సరఫరాను నియంత్రించుచు ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది. కరెన్సీ నోట్లు నాణెంలను జారీ చేస్తూ సరఫరాను నిర్ధారిస్తుంది.అలాగే బ్యాంకింగ్ వ్యవస్థను పర్యవేక్షిస్తుంది. నాన్ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలను (ఎన్బిఎఫ్సి)ఇతర సంస్థలకు లైసెన్సులు ఇస్తూ పర్యవేక్షిస్తుంది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తూ, చెల్లింపు పద్ధతుల భద్రతలను నిర్ధారిస్తూ చెల్లింపులను, పరిష్కారాలను నియంత్రిస్తుంది. పర్యవేక్షిస్తుంది. ఆర్థిక చేరికలను,రుణ మద్దతులను అందిస్తూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. 2025 అక్టోబర్ 3న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించిన లెక్కల ప్రకారం $699.96 బిలియన్ల విదేశీ మారక నిల్వలు ఉన్నవి. దేశంలో 2025 ఆగస్ట్ నాటి లెక్కల ప్రకారం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు, 21ప్రైవేటు రంగ బ్యాంకులు,11 చిన్న ఆర్థిక బ్యాంకులు,44 విదేశీ బ్యాంకులు,5 చెల్లింపు బ్యాంకులు ఉన్నవి. ఇంకా నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ (నాబార్డ్/ఎన్ఎబిఎఆర్ డి)బ్యాంకు పర్యవేక్షణ కింద సహకార బ్యాంకులు, గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులు,లోకల్ ఏరియా బ్యాంకులు ఉన్నవి.2025 జనవరి నాటికి 15 ఏండ్ల వయస్సుకు మించి ఉన్న పెద్ద వయస్కుల్లో దాదాపు 89 శాతం మందికి,2.5 బిలియన్ల(250 కోట్ల ఖాతాలు) ఖాతాలు బ్యాంకులలో ఉన్నవి.2024 నవంబర్ నాటి లెక్కల ప్రకారం వివిధ బ్యాంకులలో దాదాపు రూ.224.7 లక్షల కోట్ల డిపాజిట్ లు ఉన్నవి. బ్యాంకులు తమ ఆదాయాలు పెంచుకోవడానికి ఖాతాదారుల/ప్రజల నుండి ఖాతా నిర్వహణ,ఎటిఎం(ఆటో మేటెడ్ టెల్లర్ మిషన్) పరిమితికి మించి డబ్బుల ఉపసంహరణకు,చెక్కు లావాదేవీలు, లోన్ ప్రాసెసింగ్ రుసుము, చెక్ బుక్ ఛార్జీలు, ఎన్ఇఎఫ్టి(నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ ఫర్), ఆర్టిజిఎస్(రియల్ టైమ్ గ్రాస్ సెటిల్ మెంట్) నగదు బదిలీల రుసుం. హౌసింగ్, వాహనం, వ్యక్తిగత, గోల్డ్ లోన్ రుణాలపై వడ్డీలు, బంగారు ఆభరణాల పరీక్ష, మూల్యాంకనం, ఎస్ఎంఎస్(షార్ట్ మెసేజ్ సర్వీస్) హెచ్చరికలు, డిమాండ్ డ్రాఫ్ట్, లాకర్ సౌకర్యం, ఓవర్ డ్రాఫ్ట్, ముందస్తు ఖాతా ముగింపు,అధిక లావాదేవీలు మొదలగు బ్యాంకు సేవలపై ఖాతాదారుల/ప్రజల నుండి రుసుములు వసూలు చేస్తూ లాభాలను పొందుచున్నవి.డిపాజిట్ దారులకు సాధారణ వడ్డీగా 2.50 శాతం నుండి 8.50 వరకు చెల్లిస్తున్నారు.బ్యాంకులు ఇచ్చే రుణాలపై సంవత్సరానికి/ఫర్ ఆనమ్ 9.98 శాతం నుండి 24 వరకు,10.60 నుండి 16.50 శాతం వరకు,ఫ్యాక్టరీ లోన్స్ పై 9 నుండి 27 శాతం వరకు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ కంపెనీలు 9 నుండి 30 శాతం వరకు వడ్డీలను వసూలు చేస్తున్నవి.ఇలా బ్యాంకులు వడ్డీలు,రుసుముల రూపేణా వసూలు చేస్తూ లాభాలను సాధించుచున్నవి.అలాగే డిపాజిట్ /పొదుపు దారుల డబ్బులతో మధ్యవర్తిత్వం వహిస్తూ లావాదేవీలను సాగిస్తున్నవి.

1967 లో హజారే కమిటీ "ఇండస్ట్రీయల్ ప్లానింగ్ అండ్ లైసెన్సింగ్ పాలసీ" నివేదికను ఇచ్చారు.అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ 1969 జూలై 19 న రూ.50 కోట్లు అంతకంటే ఎక్కువ డిపాజిట్లు ఉన్న 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేశారు.అప్పటి నుండి వ్యవసాయం,చిన్న పరిశ్రమలు,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రుణాలు లభించినవి. సంపద వికేంద్రీకరణగా,ప్రజా సంక్షేమం లక్ష్యంగా బ్యాంకు సేవలు ప్రజలకు చేరువైనవి.కాని నేడు రైటాఫ్ ప్రతిపాదికన బ్యాంకుల దగ్గర బడాబాబులు తీసుకున్న అప్పులను మాఫీ చేస్తున్నారు.2025 జూలై 22 న ఎంపీ రితబ్రత బెనర్జీ రాజ్యసభలో బ్యాంకు లోన్స్ మాఫీపై అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి 2015, 2016 ఆర్థిక సంవత్సరం నుండి 2024, 2025 వరకు రూ.12,08,828 కోట్లు మాఫీ చేసినట్లుగా వెల్లడించారు. 2022 డిసెంబర్ నాటికి దేశ వ్యాప్తంగా ఉద్దేశ్యపూర్వకంగా అప్పుల ఎగవేత దారుల సంఖ్య 16,044 మంది బడాబాబులు ఉన్నారని,ఇందులో 85 శాతం రుణాలు ప్రభుత్వ బ్యాంకులవని నివేదించాయి. లోన్స్ రైటాఫ్ అంటే బ్యాంకుల పరిభాషలో "అప్పులను మాఫీ చేయకూడదు"! అట్లాగని బ్యాంకుల ఆస్తుల పట్టికలో చెత్త/మొండి బకాయిలు, చెత్త లోన్స్ ఉండకూడదని భావించి తొలగిస్తారు.కాని వాస్తవంగా లోన్స్ రైటాఫ్ అంటే మాఫీ చేయడమే జరుగుతుంది.

టి.సుబ్బరామి రెడ్డి ఆర్థికంగా దివాళా తీసిందని ,అప్పు పుడుత లేదని మీడియాలో వచ్చిన వార్తలు చూసిన మెజారిటీ ప్రజలు అయ్యో పాపం అన్నారు. ఎందుకంటే ? ఎంపీగా, కేంద్ర గనుల సహాయ మంత్రిగా,సినీ నిర్మాతగా,బోళా శంకరుడి భక్తుడిగా ,రుద్రాక్ష మాలలతో నిత్య పూజలు చేస్తున్నట్లు చిత్ర విచిత్రంగా టీవీల్లో కనిపించిన సుబ్బరామిరెడ్డికి అట్లెట్లయిందని ప్రశ్నించుకున్నారు. ఇక కొన్ని రోజుల పిదప సుబ్బరామి రెడ్డికి రూ.5,700 కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్న పిడుగు లాంటి వార్తతో ఉలిక్కిపడినారు.బ్యాంకు లోన్స్ కట్ట లేదని ఇంటి తలుపులను పీక్క పోయిన వారిని,ట్రాక్టర్లను, టూవీలర్స్ గుంజుకపోయిన బ్యాంకులను చూసినాము గాని ,వేల కోట్ల రూపాయల అప్పులను ఎట్లా? మాఫీ చేస్తారని ప్రశ్నించారు. టి.సుబ్బరామిరెడ్డి కుటుంబం ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్న"గాయత్రి ప్రాజెక్ట్"ప్రభుత్వ బ్యాంకులైన కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) ప్రభుత్వ వాటా 45.48శాతం,ఎల్ఐసి(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)49.24 శాతం వాటా కలిగిన బ్యాంకులకు దాదాపు రూ.8,100 కోట్ల అప్పును చెల్లించకుండా మొండికేసింది.అప్పుడు బ్యాంకులు "నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్సీఎల్టీ)హైదరాబాద్ కోర్టులో గాయత్రి ప్రాజెక్ట్ పై దివాళా పిటిషన్ ను వేశాయి. 2013 కంపెనీల చట్టం,2016 ఇన్ సాల్వెన్సీ అండ్ బ్యాంక్ రప్టసీ కోడ్(ఐబీసీ దివాళా కోడ్) మార్గదర్శకంగా గాయత్రి ప్రాజెక్ట్ ఆస్తులను "లిక్విడేషన్"లో పెట్టడం జరిగింది. అయినగాని గాయత్రి ప్రాజెక్ట్ ఆస్తులను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు.అప్పుడు గాయత్రి ప్రాజెక్ట్ వారే వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓటిఎస్)కింద రూ.2,400 కోట్లు చెల్లించడానికి ముందుకు వచ్చారు.దానితో ఎన్సీఎల్టీ ఆమోదం తెలిపింది. బ్యాంకులు కూడా మధ్యేమార్గంగా సమ్మతించారు. దానితో గాయత్రి ప్రాజెక్ట్ చెల్లించ వలసిన రూ.8,100 కోట్లు లోన్స్ కు బదులుగా రూ.2,400 కోట్లు లోన్స్ చెల్లించారు. ఇలా చట్టబద్ధంగా రూ.5,700 కోట్లు అప్పు మాఫీ కావడంతో పాటుగా మరల గాయత్రి ప్రాజెక్ట్ స్వంతం కావడాన్ని ప్రజలు ఆశ్చర్యంగా చెప్పుకుంటున్నారు. చేతి వృత్తుల వారు, రైతులు, స్వయం ఉపాధితో జీవించాలనుకునే సామాన్యులు బ్యాంకు రుణాలు కావాలని అడిగితే అవరోధాలు ఎదురవుతున్నవి.అదే బడాబాబులకు, పారిశ్రామిక వేత్తలకు, కార్పోరేట్ కంపెనీలకు మాత్రం వేల కోట్ల రూపాయల రుణాలను అప్పనంగా ఇస్తూ రైటాఫ్ పేరుతో మాఫీ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు రుసుముల,వడ్డీల పేర చెల్లిస్తున్న డబ్బులే బ్యాంకుల లాభాలని,బ్యాంకుల డబ్బులన్నీ ప్రజల శ్రమ ఫలితంగా పోగైన డబ్బులుగా గుర్తించాలని కోరుచున్నారు. ప్రభుత్వమే బ్యాంకుల డబ్బులను రుణాలుగా తీసుకుని ఉపాధి అవకాశాలను పెంచడానికి, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడానికి, ప్రాజెక్ట్ ల నిర్మాణానికి వెచ్చించి దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నారు.



మేరుగు రాజయ్య
దుద్దెనపల్లి, సైదాపూర్
9441 440 791

Annex

Rajya Sabha Unstarred question no. 244, regarding Written off loans of Public Sector Banks

Loans written-off by Public Sector Banks

(Amounts in crore Rs.)

| Bank | FY 2020-21 | FY 2021-22 | FY 2022-23 | FY 2023-24 | FY 2024-25* |
|---|---|---|---|---|---|
| Bank of Baroda | 14,782 | 17,967 | 17,998 | 10,518 | 8,796 |
| Bank of India | 8,815 | 10,443 | 8,694 | 9,897 | 7,959 |
| Bank of Maharashtra | 4,931 | 3,118 | 1,491 | 990 | 796 |
| Canara Bank | 9,132 | 8,422 | 12,760 | 11,827 | 14,350 |
| Central Bank of India | 5,992 | 1,236 | 10,258 | 10,001 | 3,370 |
| Indian Bank | 8,371 | 8,347 | 7,952 | 8,734 | 4,916 |
| Indian Overseas Bank | 4,618 | 3,769 | 3,412 | 7,179 | 3,885 |
| Punjab and Sind Bank | 71 | 1,134 | 2,283 | 796 | 1,521 |
| Punjab National Bank | 15,877 | 18,312 | 16,578 | 18,317 | 12,159 |
| State Bank of India | 34,402 | 19,666 | 24,061 | 16,161 | 20,309 |
| UCO Bank | 9,410 | 3,851 | 2,575 | 1,938 | 1,566 |
| Union Bank of India | 16,983 | 19,484 | 19,175 | 18,264 | 11,634 |

*Source: RBI*
* *RBI provisional data for FY 2024-25*






## చిత్తడి నేలల గుర్తింపు.. సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

- ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం
- చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియలో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నాం
- సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్
- వీరాపురం, పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు
- కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
- స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

జయభేరి, అమరావతి:

'చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.

పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించాను

చిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది.

పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం.

రాష్ట్రంలోనే అతిపెద్ద చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి'' అని చెప్పారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతి ప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలుష్యం కోరల్లో బోడుప్పల్ కార్పొరేషన్ లోని చెంగిచెర్ల

- మండి నుండి దుర్వసనతో ప్రాణాలు కోల్పోతున్న స్థానిక ప్రజలు
- దుర్వసన వలన రోగాలభారీపడి ప్రాణాలు కోల్పోతున్నారు
- మండి కాలుష్యం వలన స్థానిక భూగర్భం జలాలు పూర్తిగా కలుషితం
- పగలంతా దట్టమైన పొగతో కాలుష్యం సాయంత్రం నుండి తెల్లవార్లు దుర్వసనతో హింసిస్తున్న నిర్వహకులు
- భిక్కు భిక్కుమని బ్రతుకుతున్న చెంగిచెర్ల ప్రజలు
- ఇంత జరుగుతున్న అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని కొత్త చెందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండి ముట్టడి



జయభేరి, మేడిపల్లి, అక్టోబర్ 15 :

హైదరాబాద్ మహానగరానికి అతి సమీపంలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి బాగా జరుగుతుంది అని అనుకోని ఎన్నో ఆశలతో ప్రతి రూపాయి కూడా పెట్టి ఎన్నో ఆశలతో మంచి వాతావరణంలో ఇల్లు కట్టుకొని ప్రశాతంగా కుటుంబ సభ్యులతో కలసి బ్రతుకుతున్న జనజీవనంలోకి ఒక మహమ్మారి సంస్థ జంతువులయొక్క కాలేభారలతో చేస్తున్న నిర్వకం వలన తీవ్ర వాతావరణ కాలుష్యంతో అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు ముఖ్యగా చిన్న పిల్లలు, మహిళాలు, వృద్ధులు,తీవ్ర ఇబ్బందులకు గురైతు అనేక రోగాలభారీన పడి ప్రాణాలు కోల్పోతున్నరని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కొత్త చెందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చెంగిచెర్ల ప్రజలతో కలసి మండి ముట్టడి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కొత్త చెందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ మండి దాదాపు 16 సంవత్సరాలపైచిల్క నుండి ఉంది కానీ కొంతకాలంగా మండిలో బైలరింగ్ పేరుతో ఇతర జంతువులయొక్క కాలేభారలు ( బయోఆర్గనీక్స్ ), ఎముకలు, జంతువుల యొక్క చెర్మం వంటి వాటితో ఆయిల్ తయారీ కర్మగారం ఎర్పాటుచేయడంతో ఆ ఆయిల్ తయారీ కర్మగారం నుండి విపరీతమైన కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై పొగ ప్రాణంతకంమై విషయపూరితమైన దుర్వసనతో కూడకున్న గాలికి చిన్నపిల్లలనుండి పెద్దలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురైతు అనేకమైన రోగాలైన శ్వాసకోస గుండెకు సంబందించిన వ్యాధులు, చెర్మ వ్యాధులు,మరియు క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలతో కొన్ని సందర్భలలో శ్వాసఅడక ప్రాణాలు కోల్పోతున్న సందర్భలు రోజంతా దట్టమైన పొగ భయంకరమైన దుర్వాసనలతో స్థానికంగా ఉండే ప్రజల ప్రాణాలను తీస్తున్న ఈ భయంకరమైన కాలుష్యం ఒక్కవైపు ఉంటే జంతువుల యొక్క కాలేభారలు ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో కుక్కలు మరియు పందులు ఈగలు, దోమలు, పెరిగి ప్రజలు అనేక అనారోగ్యల భారీనపడుతున్నారని మండి నిర్వహికుల పై మండిపడ్డారు మరల దుర్వసన వస్తే చెంగిచెర్ల ప్రజలతో కలసి పెద్ద స్థాయిలో ప్రతిఘటిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు కొత్త ప్రభాకర్, కుర్రిశివశంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మణ్ గౌడ్, కొత్తసుశాంత్ గౌడ్, గణేష్ నాయక్, ఉమేష్ చారీ, లింగస్వామి, కట్ట జగన్ సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ రూపురేఖలు

జయభేరి, అమరావతి:

గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చింది.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుందని మంత్రి లోకేష్ అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. మంత్రి మట్లాడుతూ.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివస్తున్నాయి.. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. గూగుల్ పెట్టుబడి వల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. సెప్టెంబర్2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎస్కు వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశాను.. 2024 నవంబర్లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు.. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయని లోకేష్ వెల్లడించారు.



## పాన్ ఇండియా ఫిల్మ్ 'మైసా'కి స్టార్ కంపోజర్ జేక్స్ బిజోయ్ మ్యూజిక్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న 'మైసా' అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్ తో పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. బ్లాక్ బస్టర్ సరిపోదా శనివారం ఫేం జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న విడియో రిలీజ్ చేశారు. సౌండింగ్ అదిరిపోయింది. మైసా మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుంది.మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హైఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపిస్తుంది.ఈ చిత్రానికి సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. మరిన్ని ఎక్సైటింగ్ అప్‌డేట్స్ మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: రష్మిక మందన్న

## సుధీర్ బాబు 'జటాధర' నుంచి ఫుల్ ఫన్ డ్యాన్స్



నవదళపతి సుధీర్ బాబు మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ యాక్షన్ మూవీ జటాధర నుంచి ప్రమోషనల్ సాంగ్ "ట్రెండ్ సెట్ చెయ్ " రిలీజ్ అయింది. ఇన్స్టంట్ గా ఈ సాంగ్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎంటర్‌టైనింగ్ బీట్స్, కలర్ఫుల్ విజువల్స్, సుధీర్ బాబు ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో పాట మంచి వైబ్ క్రియేట్ చేస్తోంది. రీస్ & జైన్ సామ్ కంపోజ్ చేసిన ఈ సాంగ్ యూత్‌ఫుల్ ఎనర్జీతో అదిరిపోయింది. లిరిసిస్ట్ శ్రీమణి తెలుగుతో ఇంగ్లీష్ మిక్స్ చేస్తూ, ఆకట్టుకునే వర్డ్ ప్లేతో సాంగ్‌ను ట్రెండీగా రాశారు. జితేందర్ ,రజీవ్ రాజ్ వోకల్స్‌తో పాటకు మరింత ఎనర్జీ ఇచ్చారు స్టైలిష్ పబ్ సెట్‌లో తెరకెక్కిన వీడియోలో సుధీర్ బాబు, శ్రేయా శర్మతో కలసి స్టైలిష్ మూవ్స్ చూపిస్తూ అదరగొట్టారు. స్మార్ట్ కొరియోగ్రఫీ, కూల్ వైబ్‌తో ట్రెండ్ సెట్ చెయ్యి నిజంగానే టైటిల్‌కి తగ్గట్టే కొత్త ట్రెండ్ సెట్ చేసింది.
జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్న ఈ మిథాలజికల్ స్పెక్టాకిల్‌లో బాలీవుడ్ స్టార్ సోనాక్షి సిన్హా తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



## ఇన్‌స్టా రీల్స్.. కట్ చేస్తే హీరోయిన్‌గా క్రేజ్..


ఆమె పేరు నిహారిక ఎన్.ఎమ్. గతంలో యష్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో సినిమా ప్రమోషన్స్ చేసింది. అప్పటిలో ఈ భామతో సినిమా విడుదలకు ముందు స్టార్స్ రీల్స్ చేస్తుండేవారు. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం భాషలలో వరసగా అవకాశాలు అందుకుంటూ సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఆమె నటించిన మిత్రమండలి సినిమా త్వరలోనే అడియన్స్ ముందుకు రాబోతుంది. ఇందులో ప్రియదర్శి, ప్రసాద్ బెహరా కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటుంది. గతంలో ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు మహేష్ బాబు అంటే ఎంత ఇష్టమో చెప్పుకొచ్చింది. మహేష్ బాబు తన క్రష్ అని.. మహేష్ లాంటి వ్యక్తిని ఇప్పటివరకు చూడలేదని చెప్పుకొచ్చింది. తనకు ఐదేళ్ల వయసు ఉన్నప్పుడే మహేష్ బాబును స్క్రీన్ పై చూశానని చెప్పుకొచ్చింది. మురారి సినిమాలో మహేష్ బాబును మొదటి సారి చూశానని.. అప్పుడు తనకు ఐదేళ్ల వయసు ఉంటుందని చెప్పుకొచ్చింది. అసలు ఆ ఫీలింగ్ ఏంటో కూడా తెలియదని.. కానీ ఇప్పటికీ మహేష్ బాబే తన క్రష్ అని చెప్పుకొచ్చింది నిహారిక. ఇప్పుడు మిత్రమండలి ప్రమోషన్లలో పాల్గొంటుంది.



## గ్లామర్ ఫోజులతో కవ్విస్తోన్న హీరోయిన్..

ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇప్పటికీ అడియన్స్ హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ వయ్యారి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరంటే.. ఈ బ్యూటీ మరెవరో కాదండి.. టాలీవుడ్ బాపుబొమ్మ ప్రణీత సుభాష్. తెలుగులో అత్తారింటికి దారేది, రభస, బావ వంటి చిత్రాల్లో నటించింది. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, దర్శన్, కార్తి వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమెకు మంచి అభిమానులు ఉన్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ఆమెకు పాప, బాబు ఉన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న ప్రణీత.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన గ్లామరస్ ఫోటోస్ తెగ ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత మోడ్రన్, గ్లామర్ ఫోజులతో కవ్విస్తుంది ఈ వయ్యారి. దీంతో ఈ బ్యూటీ త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనుందంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ప్రణీత సుభాష్ షేర్ చేసిన అందమైన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజన్స్, అందం ప్రేక్షకులను ఫిదా చేశాయి. మరోవైపు తన కూతురు, కొడుకుతో కలిసి ప్రణీత పలు ఫోటోషూట్స్ చేసిన సంగతి తెలిసిందే.

## ఫిలిం ఛాంబర్ లో "ప్రభుత్వ సారాయి దుకాణం" చిత్రంపై మహిళా సమైక్య ప్రతినిధి ప్రెసిడెంట్స్ కంప్లైంట్



జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది రచనా దర్శకత్వంలో ఎస్వీఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్ పై దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రారన్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. ఇటీవల ఈ చిత్ర టీసర్ విడుదల కావడం జరిగింది. అయితే ఆ టీజర్ లోని డైలాగులు కొంత అసభ్యకరంగా ఉన్నాయంటూ చర్చలు వినిపించాయి. అలాగే ఈ చిత్ర టీచర్ లో తెలంగాణ యాసను దుర్వినియోగం చేస్తూ ఆడవారిని అవమానిస్తూ డైలాగులు ఉన్నాయంటూ నేడు కొంతమంది మహిళలు స్పందించడం జరిగింది. తెలుగు ఫిలిమ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్ గారిని కలిసి మహిళా సమైక్య ప్రతినిధులు కంప్లైంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా సమైక్య ప్రతినిధి దీపా దేవి గారు మాట్లాడుతూ... "ప్రభుత్వ సారాయి దుకాణం అనే చిత్ర టీజర్ లో మహిళలను కించపరుస్తూ డైలాగులు ఉన్నాయి. తెలంగాణలోని మహిళలు ఎంత నీచంగా మాట్లాడుతారా? అంతేకాక ఆడవారితో కూడా అటువంటి బూతులతో కూడిన డైలాగులు చెప్పించారు. భవిష్యత్తును ఎటు తీసుకువెళ్లాం అనుకుంటున్నారు? తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని ఏం చేద్దాం అనుకుంటున్నారు? ఈ చిత్రం విడుదలయితే మేము ఊరుకోము, ఖబర్దార్. దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత ఇటువంటి చిత్రాలు తీయడం అనేది చాలా తప్పు. మహిళలు మీకు అలా కనిపిస్తున్నారా? రాజకీయాలలోని మహిళల గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈ సినిమాను విడుదల కానివ్వము. అవసరమైతే సంసార్ బోర్డును ముట్టడిస్తాం" అన్నారు.
మరొక మహిళ సమైక్య ప్రతినిధి నీరజ గారు మాట్లాడుతూ... "రోజురోజుకు సినిమాలు తీసే విధానం దిగజారిపోతుంది. కేవలం డబ్బులు సంపాదించుకోవడం కోసం ఎలా పడితే అలా సినిమా తీస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సారాయి దుకాణం అనే టైటిల్ తో వస్తున్న చిత్రంలో తెలంగాణ యాసను అవమానిస్తున్నారు. ప్రపంచమంతా మన తెలంగాణ అభివృద్ధిని చూస్తుంటే ఇటువంటి నిజమైన భాషతో ఆడవారిని దూషిస్తూ ఇటువంటి సినిమాలు తీయడం, యువతను తప్పుదారి పట్టించేలా ఇటువంటి సినిమాలు తీయడం మంచిది కాదు. జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఇటువంటి చిత్రాలు చేయడం అనేది సరైనది కాదు. మీ ఇంట్లో ఆడవారు ఇటువంటి బూతులతో కూడిన భాషను ఉపయోగిస్తే మీరు ఊరుకుంటారా? ఈ సినిమాను నిలిపివేయకపోతే దర్శకుడు ఇంటిని ముట్టడిస్తాం. డబ్బు కోసం ఇటువంటి సినిమాలను చేయకండి" అన్నారు.
ధనమ్మ గారు మాట్లాడుతూ... "ఎంతో గౌరవంగా ఎన్నో పండుగలు వ్యవహరించే తెలంగాణ మహిళలను కించపరుస్తూ ఇటువంటి సినిమాలు చేయకండి. ప్రభుత్వ సారాయి దుకాణం సినిమాలో ఎన్నో బూతులు ఉన్నాయి. ఈ సినిమాను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాము. లేదంటే చాంబర్ ను, సెన్సార్ బోర్డును ముట్టడిస్తాము" అని హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్ ముఖ్య కార్యదర్శి తమాత్ర ప్రసాద్ గారికి ఈ చిత్రాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మహిళా సమస్యల ప్రతినిధులు దీపా దేవి, పద్మ, నీరజ, ధనమ్మ, చంద్రమ్మ, నసీమా తదితరులు వినతి పత్రం అందజేశారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**